తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ| జనగాం |ములుగు నిర్మల్ |మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం అసిఫాబాద్
మహబూబాబాద్
పేజీలు : 08 | సోమవారం
18 ఆగస్ట్ 2025
Follow :



# ఐయామ్ రెడీ..!

**భూపాలపల్లిలో విక్రయాలకు సిద్ధమైన వినాయక విగ్రహాలు**

- ఆధునిక డిజైన్లతో ఆకట్టుకునే విధంగా తయారీ
- 12 అడుగుల వరకు అందుబాటులో..
- రూ.3 వేల నుంచి రూ.30 వేల వరకు ఉన్న ప్రతిమల ధరలు
- ఇప్పటికీ అడ్వాన్స్‌లు ఇచ్చి వెళ్తున్న నిర్వాహకులు



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లాకేంద్రంలో వినాయక విగ్రహాలు విక్రయాలకు సిద్ధంగా ఉన్నాయి.. ఆధునిక డిజైన్లతో ఆకట్టుకునే విధంగా విగ్రహాలను తయారు చేసి వ్యాపారులు విక్రయాలకు సిద్ధం చేశారు.. చిన్న సైజు నుండి 12 అడుగుల ఎత్తు వరకు విగ్రహాలను అందుబాటులో ఉంచారు..
ఒక్కో విగ్రహం ధర రూ.3 వేల నుంచి రూ.30 వేల వరకు ఉన్నాయి.. వినాయక చవితికి పదిరోజుల ముందు నుండే వినాయక కమిటీల సభ్యులు అడ్వాన్స్‌లు ఇచ్చి వెళ్తున్నారు.

వినాయక చవితి పర్వదినం సమీపిస్తుండడంతో ఉత్సవాల కోసం కమిటీల సభ్యులు ఉవ్విళ్లూరుతున్నారు. మండపాల్లో ప్రతిష్ఠించడానికి వినాయక విగ్రహాలను విక్రయదారులు అందుబాటులో ఉంచగా, వాటిని కొనుగోలు చేసేందుకు ఇప్పటినుండే అడ్వాన్సు చెల్లించి బుక్ చేసుకుంటున్నారు. వినాయక పండుగ వచ్చిందంటే పట్టణాలు, మారుమూల గ్రామాలు, గిరిజన తండాల్లో సైతం పోటీ పడి నవరాత్రోత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహిస్తారు. ఇలాంటి పరిస్థితులు ఉన్న నేపథ్యంలో మార్కెట్ లో అందుబాటులో ఉన్న విగ్రహాలన్నీ అదును నాటికి హాట్ కేకుల్లా అమ్ముడు పోతున్నాయి. దీంతో ఈ విగ్రహాల వ్యాపారులకు మంచి ఆదాయం కలిసి వస్తుంది. వినాయక చవితి పర్వదినం సమీపిస్తుండడంతో ఉత్సవాల కోసం నిర్వాహక కమిటీ సభ్యులు ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్నారు. నవరాత్రి ఉత్సవాలతో పల్లెలు, పట్టణాల్లో భక్తిభావం పెరిగి ప్రతి సంవత్సరం వినాయక మండపాలు పెరుగుతూ వస్తున్నాయి. ఉత్సవాల సందర్భంగా నిర్వాహకులు గతంలో హైదరాబాద్, వరంగల్ ప్రాంతాల నుంచి విగ్రహాలను తెచ్చుకునేవారు. ప్రస్తుతం పోటీపడి విగ్రహాలను ఏర్పాటు చేస్తున్నారు. మండలకేంద్రాలు, నియోజకవర్గకేంద్రాల్లో విరివిగా విగ్రహాలు అందుబాటులో ఉంటున్నాయి. గత ఐదారేళ్లుగా రాజస్థాన్ కళాకారులతో కొందరు వినాయక ప్రతిమలను తయారు చేయించి విక్రయిస్తున్నారు. మరికొందరు ఇతర ప్రాంతాల నుంచి కొనుగోలు చేసి ఇక్కడ విక్రయిస్తున్నారు. ప్రస్తుతం జయశంకర్ భూపాలపల్లి జిల్లాకేంద్రంలో అనేక విగ్రహాల దుకాణాలు వెలిశాయి. విగ్రహాలను విక్రయించేందుకు పట్టణంలోని ప్రధానరహదారి పక్కనే వందలాది విగ్రహాలను నెలకొల్పి విక్రయాలు కొనసాగిస్తున్నారు. సుమారు రెండు ఫీట్ల నుంచి 12 ఫీట్ల ఎత్తు గల విగ్రహాలు వివిధరకాలలో సిద్ధంగా ఉన్నాయి. విగ్రహం డిజైన్‌ను బట్టి రూ.2 వేల నుండి రూ.30 వేల వరకు విక్రయిస్తున్నారు. ఇప్పటికే నిర్వాహకులు తమకు అవసరమైన విగ్రహాలను విక్రయదారుల వద్ద ఎంపిక చేసుకొని అడ్వాన్సులు ఇచ్చి వెళు
_న్నారు. పండుగ రోజున వాటిని తమతమ గ్రామాలకు తీసుకెళ్లే విధంగా ఏర్పాట్లు చేసుకుంటున్నారు. జయశంకర్ జిల్లాలో సుమారు 1000 వరకు మండపాలు ఏర్పాటు చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాల వల్ల పర్యావరణ సమస్య తలెత్తుతుందని భావించేవారు మట్టి గణపతులను కూడా విక్రయిస్తే బాగుండని వాటికోసం ఎదురు చూస్తున్నారు. ఈ మట్టి విగ్రహాల ధర కూడా రూ.4 వేల నుంచి రూ.7 వేల వరకు ఉంటుందని అంచనా ఉన్నప్పటికీ ఇంకా అందుబాటులోకి రాలేదు. వినాయక చవితి సమీపిస్తుండడంతో విగ్రహాల విక్రయాల దుకాణాల వద్ద ఇప్పటినుండే సందడి నెలకొంటుంది. హిందువులకు ప్రధాన పండుగలలో ఒకటైన వినాయక చవితి కోసం వివిధ రూపాలలో ఉండే



గణపతి విగ్రహాలు మార్కెట్ లో సిద్ధంగా ఉండడంతో పట్టణాలకు వచ్చిపోయేవారిలో కొందరు విగ్రహాల ధరలను తెలుసుకుని వెళ్తున్నారు. నిర్వాహక కమిటి సామూహికంగా నిర్ణయం తీసుకున్నాక ఏ ధరలో విగ్రహాన్ని కొనుగోలు చేయాలో అప్పుడు వారు వచ్చి అందుబాటు ధరలో కొనుగోలు చేసేందుకు సిద్ధమవుతున్నారు. ఏది ఏమైనా వినాయక చవితి సమీపిస్తున్న కొద్ది విగ్రహాలకు గిరాకీ పెరుగుతుండడం వ్యాపారస్తులకు మంచి ఆదాయం కలిసి వస్తుంది.

## కన్నుల పండుగగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు

### ధ్వజస్తంభం ఎక్కి, ఉట్లు కొట్టిన యాదవులు

**పాలకుర్తి, ఆగస్టు 17 (జనంసాక్షి) :** శ్రీకృష్ణ జన్మాష్టమిని పురస్కరించుకొని మండల కేంద్రంలోని పాలకుర్తి యాదవ (పెద్దగొల్ల) సలేంద్ర సోమన్న ఆధ్వర్యంలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు ఆదివారం మండల కేంద్రంలో గల పంచ గుల్ల దేవాలయం వద్ద అత్యంత అంగరంగ వైభవంగా నిర్వహించారు, యాదవులు ఉట్లు కొట్టుడు కార్యక్రమం కన్నుల పండుగగా యాదవ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉట్లు కొట్టుడు కార్యక్రమం తో పాటు వర్షం ఆటంకం కలిగించినప్పటికీ వర్షాన్ని సైతం లెక్కచేయకుండా యాదవులు ధ్వజ స్తంభాన్ని ఎక్కి, ఉట్లు కొట్టుడు కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ఉట్లు కొట్టుడు కార్యక్రమాన్ని చూసేందుకు ప్రజలు తండోపతండాలుగా తరలివచ్చారు.



ధ్వజస్తంభంపై యాదవులు ఏర్పాటు చేసిన కానుకలను తీసుకురావడానికి యాదవ యువకులు కృషి చేశారు. ధ్వజ స్తంభానికి గ్రీస్ రుద్దడంతో పాటు కింద నల్ల రేగడి మట్టి ఏర్పాటు చేయడంతో వర్షంలో ధ్వజస్తంభం ఎక్కేందుకు యువకులు ఇబ్బందులు ఎదురైనప్పటికీ సాహసం చేశారు. ఒకరి సహాయంతో మరొకరు ధ్వజస్తంభం ఎక్కి ధ్వజస్తంభం పైన యాదవ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కానుకలను తీసుకువచ్చారు. ధ్వజస్తంభం ఎక్కిన యువకులను పెద్ద గొల్ల సలేంద్ర సోమన్న అభినందించారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు సలేంద్ర సలేంద్ర శ్రీనివాస్, సలేంద్ర సంపత్, బెల్లి యుగంధర్, బెల్లి కుమార్, చిలువేరు గట్టయ్య, కత్తుల సోమన్న, కత్తుల యాకయ్య, కత్తుల గణేష్, కొంగరి సంతోష్, కత్తుల నరేష్, చిలివేరి శ్రీనివాస్, సలేంద్ర గట్టయ్య, కొంగరి ఐలోని, కత్తుల సొమ్మల్లు, చిలువేరు రాజు, సలేంద్ర మల్లయ్య, తో పాటు యాదవ కులస్తులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## జిఎన్ఆర్ కాలనీలో జిల్లాధికారులు పర్యటన

**నిర్మల్ బ్యూరో, ఆగస్టు17 (జనంసాక్షి)** నిర్మల్ జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, ఉమ్మడి జిల్లా ప్రత్యేక అధికారి హరికిరణ్ ఆదివారం పట్టణంలోని జి ఎన్ ఆర్ కాలనీలో ప్రత్యక్షంగా పర్యటించి, పరిశీలించారు. కాలనీలో వరద నీరు ప్రవహించడంతో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను అధికారులను అడిగి తెలుసుకున్నారు. గత మూడు సంవత్సరాలుగా భారీ వర్షాలతో కాలనీలో చేరిన వరద నీరు, తలెత్తిన ఇబ్బందులను కాలనీవాసులు అధికారులకు వివరించారు.

**తక్షణ చర్యలకు సిద్ధం : ప్రత్యేక అధికారి**

మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా జిల్లాలోని లోతట్టు ప్రాంతాలు జలమయమవుతున్నాయని, ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తక్షణ చర్యలు చేపడుతున్నామని ప్రత్యేక అధికారి స్పష్టం చేశారు. కాలనిలో వరదనీటి ఇబ్బందులు తలెత్తకుండా శాశ్వత పరిష్కార చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు.



**ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : జిల్లా కలెక్టర్**

కాలనీలో వరద నీరు ప్రవహించిన నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా జిల్లా యంత్రాంగం పటిష్ట చర్యలు చేపడుతోందని తెలిపారు. ఎన్డిఆర్ఎఫ్ టీములు సిద్ధంగా ఉన్నాయని, అత్యవసర పరిస్థితుల్లో వెంటనే కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ 9100577132 ను సంప్రదించాలని సూచించారు. ఈ పరిశీలనలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్న కళ్యాణి, రెవెన్యూ, నీటిపారుదల, మున్సిపల్, వైద్య శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మల్లంపల్లి ఎస్ఆర్ఎస్పి తాత్కాలిక రోడ్డును ఏర్పాటు చేయాలి

- పది రోజులైనా ఎస్సారెస్పీ కాలువ పై కూలిపోయిన బ్రిడ్జికి మరమ్మతులు పనులు చేపట్టలేదు
- ఇసుక లోడుతో వస్తున్న లారీలతో ఇబ్బంది పడుతున్న గ్రామస్తులు

**మల్లంపల్లి,ఆగస్ట్17(జనంసాక్షి):** ములుగు జిల్లా మల్లంపల్లి ఎస్సారెస్పీ కాల్వపై ఈనెల 7వ తేదిన కూలి పోవడంతో బస్సులు, లారీలు ములుగు వైపు నుండి వెళ్లే లారీలు పందుకుంట,వెంకటేశ్వర్ల పల్లి,రామచంద్రపూర్, శ్రీనగర్ వైపు నుండి వెళ్తున్నాయి.పందికుంట మధ్యలో ఉన్నటువంటి రోడ్డు పూర్తిగా పాడైపోతుందని అని పందికుంట, రామచంద్రపూర్, వెంకటేశ్వర్ల పల్లి గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి ఎస్సారెస్పీ కాలువపై బ్రిడ్జి నిర్మాణం పనులు త్వరగా ఏర్పాటు చేసి బస్సులను లారీలను బ్రిడ్జి పై నుంచి మల్లించే ప్రయత్నం చేయాలని ప్రభుత్వాన్ని ఎమ్మార్పీఎస్ టిఎస్ ములుగు జిల్లా అధ్యక్షులు గడ్డం భద్రయ్య కోరుతున్నారు.మల్లంపల్లి దగ్గర ఎస్సారెస్పీ కాలువపై బ్రిడ్జి కూలి పోయి ఇప్పటికీ పది రోజులవుతున్నప్పటికీ, ఎటువంటి తాత్కాలిక రోడ్డు నిర్మాణ పనులు చేపట్టకపోవడంతో,పందికుంట నుంచి ఇసుక లారీలు అతిగాలోడుతో వెళ్లడంతో రోడ్డు మొత్తం గుంతలు గుంతలుగా మారి దుమ్ము లేస్తూ బురదమాయంతో గ్రామస్తులకు తీవ్ర ఇబ్బందుల అవుతుందని ఎమ్మార్పీఎస్ టీఎస్, ములుగు జిల్లా అధ్యక్షులు తెలుపుతున్నారు. ఇప్పటికైనా ఉన్నత స్థాయి అధికారులు స్పందించి ఎస్సారెస్పీ కాలువ పై తాత్కాలిక రోడ్డు నిర్మాణం చేపట్టి బస్సులు లారీలను అటువైపు మళ్లిం చాలని కోరుతున్నారు.

# టూ వీలర్ ఢీకొని ఒక వ్యక్తి మృతి



**భూపాలపల్లి, ఆగస్టు 17 (జనంసాక్షి):** శనివారం తెల్లవారుజామున 04.00 గంటల ప్రాంతంలో కమలాపూర్ దగ్గర్లో గల బొగ్గుల వాగు దగ్గర కారు టూవీలర్ ఢీకొని ఒక వ్యక్తి మృతి వివరాల్లోకి వెళితే గడ్డి గాని పల్లె కి చెందిన కొండగుర్ల రాజేందర్ తన మిత్రులతో కలిసి నాగారంలో పొలం పనులు ముగించుకుని తిరిగి తన బైకు పైన ముగ్గురు వ్యక్తులు తిరిగి ఇంటికి వస్తుండగా భూపాలపల్లి నుంచి కాటారం వైపు వెళ్తున్న కారును డ్రైవర్ అతి వేగంగా నడిపి అట్టి టూ వీలర్కు అపోజిట్ డైరెక్షన్లో ఢీకొనగా రాజేందర్ గాయాలతో స్పాట్లోనే చనిపోవడం జరిగింది అతని మిత్రులు అయినటువంటి సల్లూరి జలంధర్ ,గజ్జ వెంకటేష్కి తీవ్ర గాయాలు కావడం తో వాళ్లని మెరుగైన చికిత్స కోసం హనుమకొండకు రిఫర్ చేయడం జరిగిం ది రాజేందర్ తండ్రి నల్ల పోచయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న భూపాలపల్లి పోలీసులు మృతుడికి వివాహం జరిగి ఒక పాప ఉంది.

# నేడు నిర్మల్ నుండి"కదిలి"కి పాదయాత్ర

- సాయి దీక్ష సేవా సమితి అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి



**నిర్మల్ రూరల్,ఆగస్టు17(జనంసాక్షి):** నిర్మల్ జిల్లాలోని దిలావర్పూర్ మండలం కదిలిలో వెలిసినటువంటి ప్రముఖ పుణ్యక్షేత్రమైన మాతా అన్నపూర్ణేశ్వర కదిలేపాపహరేశ్వర స్వామి దేవాలయానికి సోమవారం నిర్మల్ నుండి పాదయాత్రగా భక్తులు వెళుతున్నట్లు సాయి దీక్ష సేవా సమితి అధ్యక్షులు లక్కడి జగన్మోహన్ రెడ్డి ఆదివారం తెలిపారు.ప్రతి సంవత్సరం సాయి దీక్ష సేవాసమితి ఆధ్వర్యంలో శ్రావణమాసంలో జిల్లా కేంద్రం నుండి కదిలే పాపహరేశ్వరం దేవాలయం వరకు పాదయాత్ర వెళ్తున్నట్లు ఆయన తెలిపారు.సుమారు 20 కిలోమీటర్ల వరకు పాదయాత్ర ఉంటుందని,భక్తులు తన్మయంతో ఆ పార్వతీ పరమేశ్వరుల అనుగ్రహ కటాక్షం కొరకు పాదయాత్ర పాదయాత్ర చేపడుతున్నట్లు తెలిపారు.భక్తుల కొంగుబంగారంగా వీరాజిల్లుతున్న కదిలి పాప హరేశ్వర స్వామి వారి దర్శనానికి తెలుగు రాష్ట్రాల ప్రజలే కాకుండా ఇతర ప్రాంతాల వారు సైతం స్వామివారి దర్శనానికి వస్తుంటారని తెలిపారు.సోమవారం నిర్వహిస్తున్నటువంటి కదిలి పాదయాత్ర జిల్లా కేంద్రంలోని నటరాజ్ నగర్ ఉమామహేశ్వర శివాలయం నుండి పాదయాత్ర ప్రారంభమవుతుందని జరుగుతుందని తెలిపారు.

ఈ పాదయా త్రలో అధిక సంఖ్యలో భక్తులు హాజరై స్వామివారి కృపకు పాత్రులు కావాలని తెలిపారు.

# ఆదర్శ నాయకుడు ముద్దం శ్రీనివాస్ రెడ్డి



**తొర్రూరు, ఆగస్టు 17 (జనంసాక్షి):** నమ్మిన సిద్ధాంతం కోసం తుది శ్వాస వరకు కట్టుబడి ఉన్న ఆదర్శ నాయకుడు ముద్దం శ్రీనివాస్ రెడ్డి అని ఎమ్మెస్సార్ స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకుడు,అమ్మాపురం మాజీ ఎంపీటీసీ ముద్దం విక్రమ్ రెడ్డి తెలిపారు.ఎమ్మెస్సార్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో కమ్యూనిస్టు నాయకుడు ముద్దం శ్రీనివాస్ రెడ్డి 10వ వర్ధంతి కార్యక్రమం ఆదివారం డివిజన్ కేంద్రంలోని అన్నారం రోడ్డులో నిర్వహించారు. అనంతరం గోశాల షెడ్డు నిర్మాణానికి రూ.6 వేలు ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి స్థూపానికి, విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మహా అన్నదాన కార్యక్ర మం నిర్వహించారు. ఈ సందర్భంగా విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ నమ్మిన సిద్ధాంతం పట్ల, పార్టీ పట్ల నిబద్ధత, అంకిత భావం, అచంచల విశ్వాసం ఉన్న వ్యక్తి శ్రీనివాస్ రెడ్డి అని, పాలకుర్తి నియోజక వర్గంలో ట్రేడ్ యూనియన్ ఉద్యమాన్ని బలోపేతం చేయడంలో ఆయన కృషి మరువలేనిది అన్నారు. సంఘటిత, అసంఘటిత కార్మికుల సమస్యల పరిష్కారానికి శ్రీనివాస్ రెడ్డి అనేక పోరాటాలు నిర్వహించాడని గుర్తు చేశారు.అన్ని రకాల దోపిడీల నుండి సమాజాన్ని విముక్తి చేసేందుకు తన జీవితాన్నే అంకితం చేసిన కామ్రేడ్ ముద్దం స్వప్నాన్ని సాకారం చేయడమే ఆయనకు నిజమైన నివాళి అని తెలిపారు. నేటి తరం శ్రీనివాస్ రెడ్డి ఆశయాలను,ఆదర్శాలను పుణికి పుచ్చుకొని ప్రజా సమస్యల పరిష్కారానికై అలుపెరుగని పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఓమ బిక్షపతి, బొల్లం అశోక్, ఎండి యాకూబ్,గణపురం లక్ష్మణ్, కోటగిరి కాంతం, మల్లయ్య, ఎల్లయ్య, వెంకన్న, కృష్ణమూర్తి, రాములు, రామ్మూర్తి, రజనీకాంత్, యాకన్న, వెంకటేష్ పాల్గొన్నారు.

# సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- మహబూబాబాద్ టౌన్ ఇన్స్పెక్టర్ గట్ల మహేందర్ రెడ్డి

**మహబూబాబాద్ బ్యూరో, ఆగస్టు 17(జనంసాక్షి):** సైబర్ నేరగాళ్ళ పట్ల అప్రమత్తంగా ఉండాలనీ మహబూబాబాద్ టౌన్ ఇన్స్పెక్టర్ గట్ల మహేందర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సైబర్ నేరగాళ్లు రకరకాల పద్ధతుల్లో ప్రజలను మోసం చేస్తున్నారని, తాజాగా మహబూబాబాద్ పట్టణంలోని ఒక ప్రాంతానికి చెందిన గృహిణి మొబైల్ కు వాట్సప్ ద్వారా ఒక లింక్ పంపించి, సైబర్ నెట్వర్క్/టెలిగ్రామ్ లింకు ద్వారా ఇన్వెస్ట్మెంట్ చేస్తే ఎక్కువ మొత్తంలో డబ్బులు వస్తాయి అని చెప్పడంతో, మొదట వాళ్ళు పంపిన టెలిగ్రామ్ ఐడి లో స్కానర్ ద్వారా 700/- రూపాయలు పంపించినప్పుడు సైబర్ నేరగాళ్లు తిరిగి బాధితురాలి ఖాతాకు 910/- రూపాయలు జమ చేసినారు. ఇలా సైబర్ నేరగాళు ఆశచూపడం వల్ల సైబర్ నేరగాళ్లు చెప్పిన 3 రకాల ఖాతాలకు యుపిఐ నంబర్లకు మొత్తం 90,000/- రూపాయలు పంపించారని తర్వాత ఎలాంటి నగదు బాధితురాలి అకౌంట్లో జమ కాలేదని అట్టి లావాదేవీలు జరిగిన ఫోన్ నెంబర్లకు ఆమె ఫోన్ చెయ్యగా స్విచ్ ఆఫ్ ఉండటం వల్ల దీంతో తాను సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయానని గ్రహించి వెంటనే 1930 టోల్ ఫ్రీ నెంబర్కి కాల్ చేసి, స్థానిక పట్టణ పోలీస్ స్టేషన్కి వచ్చి బాధితురాలు ఇచ్చిన పిర్యాదుపై కేసు నమోదు చేశామని అన్నారు.




# పోచమ్మ తల్లి దేవాలయంలో ఘనంగా పూజలు

- కాంగ్రెస్ పార్టీ నాయకులు

**నర్సంపేట ఆగస్టు 17 (జనంసాక్షి):** నర్సంపేట పట్టణం లో వరంగల్ రోడ్ లోని పోచమ్మ తల్లి దేవాలయం లొ బోనాల జాతరలొ భాగంగా. పోచమ్మ తల్లిదేవాలయ డెవలప్మెంట్ కమిటీ నాయకులు దేవ రాంబాబు.మరియు కొలువుల వెంకటేష్ లు ఏర్పాటు చేసిన పూజ కార్యక్రమాల్లో పాల్గొని ఘనంగా పూజలు నిర్వహించి నటిపిసిసి మెంబర్ పెండెం.రామానంద్ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీ పాలాయి. శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ జిల్లా చైర్మన్ ఓర్సు. తిరుపతి పట్టణ అధ్యక్షులు బత్తిని. రాజేందర్ఈ యొక్క పూజ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు మాజీ సొసైటీ వైస్ చైర్మన్ పాలాయి. రవికుమార్ .మాజీ సర్పంచ్ శ్రీమతి శ్రీ చిలువేరు రజిని భారతి. కాంగ్రెస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి బైరి. మురళి . వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసి. రవి. కార్యదర్శులు గిరిగాని రమేష్ మోట రవి. పిన్నింటి. కిరణ్ కుమార్ రెడ్డి . దేవండ్ల తిరుపతమ్మ మౌనిక అంజమ్మ బాలకృష్ణ రాధిక నాంపెల్లి. వెంకటేశ్వర్లు ,దుసరి. కర్ణాకర్, కొలువుల వెంకట్ , పున్నం రాజు, కట్ల కిషోర్ ,ఆవుల శ్రీకాంత్ , లక్క శ్రీశైలం, దూసరి రవీందర్, బానోత్ సాయికుమార్, హనుమకొండ రాజా, బల్ల కుమార్, నాంపల్లి వెంకటేశ్వర్లు, చెన్నారం మహేందర్, వలస ఆదినారాయణ బోళ్ల అశోక్, బల్ల కుమార్ , లక్కరాజు పదో వార్డు ప్రజలు నాయకులు పాల్గొన్నారు



# నాభూమిని ఆక్రమిస్తూ, అక్రమంగా కట్టడాలు చేపడుతున్నారు

- న్యాయం చేయాలని బాధిత వృద్ధురాలు మల్లమ్మ వేడుకోలు

**కాసిపేట, ఆగస్టు 17 (జనంసాక్షి):** తమ భూమి విషయంలో అధికారులపై ఒత్తిడి తెస్తూ, అక్రమంగా తమ భూమిని ఆక్రమిస్తున్నారని, అక్రమంగా కట్టడాలు చేపడుతున్నారని, దీనికి కాంగ్రెస్ నాయకులు సహకరిస్తున్నారని బాధిత వృద్ధురాలు మల్లమ్మ కంట తడి పెట్టుకున్నారు. ఆదివారం కాసిపేట ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన సమావేశంలో బాధిత వృద్ధురాలు తమ గోడును వెళ్లబోసుకున్నారు. ఆమె వివరాల ప్రకారం కాసిపేట శివారు సర్వే నెంబర్ 213లో తమకు 2 ఎకరాలకు పై చిలుకు భూమి ఉందని, దీంట్లో నుంచి 1ఎకరాల భూమి సింగరేణి దారిలో పోయిందని, ఈ భూమిని వచ్చే పరిహారం తనకు రాకుండా తమ కోడలు, నాయకులతో కలిసి అడ్డుకుంటుందని ఆరోపించారు. తమ భర్త చనిపోయిన తర్వాత సింగరేణి పని కుమారుడికి పెట్టించానని, కుమారుడు మృతి చెందగ, ఈ పనిని తమ కోడలు ఆమె అల్లుడు కి పని అప్పగించిందని చెప్పారు. తనను ఇంట్లో నుంచి బయటకు గెంటేసారని, గత కొన్ని ఏళ్లుగా సాగు చేసుకుంటున్న భూమిని ఇప్పుడు కోడలు , ఇతరులు సుధాకర్, లక్ష్మణ్, కవిత లతో కలిసి అడ్డుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ వయసులో కోడలు నన్ను చూడకుండా బాధపెడుతున్నారని కంట తడి పెట్టుకున్నారు. తమ కుమారుడి పేరిట ఉన్న భూమిని తన పేరిట చేయాలని కోరారు. పేదలకు న్యాయం చేస్తదని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తెచ్చుకుంటే కాంగ్రెస్ నాయకులు తీరు వాళ్ల ఆవేదన చెందుతున్నామని చెప్పారు. పోలీసు, తహసిల్దార్ కార్యాలయాలకు వెళ్తే నాయకులతో మాట్లాడుకోండి అంటూ సమాధానం ఇస్తున్నారని చెప్పింది. గతంలో తనపై కోడలు, మనవరాలు, ఆమె భర్త దాడి చేశారని దీనిపై కేసు కూడా నమోదైందని తెలిపారు. బెల్లంపల్లి ఏమ్మెల్యే గడ్డం వినోద్ న్యాయం చేయాలని వేడుకున్నారు. తమ భూమిని సీనియర్ సిటిజన్ కింద తనకు పట్టా చేయాలని కోరారు.



# కల్లుగీత కార్మికుల హక్కులకై పోరాటాలు చేస్తాం

- ట్యాంక్ బండ్ పై పాపన్న విగ్రహం తక్షణమే ఏర్పాటు చేయాలి
- సర్వాయి పాపన్నగౌడ్ 375 వ జయంతిని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ హాస్పిటల్ లో పండ్ల పంపిణీ
- కల్లు గీత కార్మిక సంఘం ప్రతినిది బృందం





**ములుగు ప్రతినిధి,ఆగష్టు 17(జనంసాక్షి):** జనగామ జిల్లా కు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పేరు పెట్టాలని కల్లు గీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండెబోయిన రవి గౌడ్ కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ గౌడ్ లు ప్రభుత్వాన్ని కోరారు. పాపన్న జయంతిని పురస్కరించుకొని ములుగు ప్రభుత్వహాస్పిటల్ లో పండ్లు పంపిణి చేయడం జరిగింది. ఈ సందర్భంగా గుండెబోయిన రవిగౌడ్, బుర్ర శ్రీనివాస్ గౌడ్ లు మాట్లాడుతూ ములుగు జిల్లా కేంద్రంలో సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహాన్ని ప్రభుత్వం తక్షణమే ఏర్పాటు చేయాలని జిల్లా కేంద్రంలో కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేయాలని ఈ సందర్భ ంగా మంత్రి సీతక్కను కోరారు. ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం ట్యాంక్బండ్ పై సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహం ఏర్పాటు చేయాలనీ పెండింగ్ లో ఉన్న 13 కోట్ల రూపాయల ఎక్స్గ్రేషియాలు తక్షణమే విడుదల చేయాలని టాడి కార్పొరేషన్ నిధులు పెంచాలని ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని ఏజెన్సీ ఏరియాలో రద్దు చేసిన సొసైటీలను పునరుద్ధరణ చేయాలని డిమాండ్ చేశారు. కల్లు గీత కార్మికుల సమస్యలపై గౌడ సంఘాల ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారం కొరకు సర్దార్ సర్వాయి పాపన్న స్ఫూర్తితో మరిన్ని పోరాటాలు చేస్తామని రవి గౌడ్, శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా కన్వీనర్ ఉయ్యాల మధుకర్ గౌడ్, కునూరు సాగర్ గౌడ్, అబ్బాపురం మాజీ సర్పంచ్ కైరి మొగిలి గౌడ్, గుండెబోయిన శ్రీనివాస్ గౌడ్, బొమ్మ గాని రమేష్ గౌడ్, మోటు పోతులు రఘుపతి గౌడ్, మంద జనార్దన్ గౌడ్, గుట్ట మీది ముసలయ్య ఆలయ ప్రచార కార్యదర్శి గుండమీదీ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీ మన దేశ ప్రతిపక్ష నాయకుడిగా ఉండటం ఈ దేశ దురదృష్టం

- భూపాలపల్లి నియోజకవర్గ సోషల్ మీడియా ఇన్చార్జి దుగ్యాల రామ్ చంద్రారావు

**టేకుమట్ల, ఆగస్టు 17 (జనంసాక్షి):** రాహుల్ గాంధీ దేశ ప్రతిపక్ష నాయకుడిగా ఉండటం దేశ దురదృష్టమని భూపాలపల్లి నియోజకవర్గ సోషల్ మీడియా ఇన్చార్జి దుగ్యాల రామ్చంద్రారావు విమర్శించారు. దేశాన్ని తమ కుటుంబమే పాలించాలనే అహంకారం రాహుల్ గాంధీలో కనిపిస్తుందని, 50 ఏళ్లపాటు అధికారంలో ఉన్న తమ కుటుంబ చరిత్ర వల్ల ఈ అహంకారం వచ్చిందని ఆయన ఆరోపించారు. కొన్నేళ్ల క్రితం వరకు ప్రజలు రాహుల్ను తెలివి లేని వ్యక్తిగా, అసంబద్ధంగా మాట్లాడేవారిగా భావించారని, అయితే 2024 లోక్సభ ఎన్నికల ముందు అబద్ధాలు, తప్పుడు ప్రచారంతో హిందూ సమాజాన్ని విభజించేందుకు, ప్రలోభాలతో, భయాందోళనలతో ప్రజలను గందరగోళపరిచేందుకు ప్రయత్నించారని ఆయన విమర్శించారు. బీజేపీ ప్రభుత్వం వస్తే రాజ్యాంగం, రిజర్వేషన్లు రద్దవుతాయని భయపెట్టడం, మహిళ లకు ఏడాదికి లక్ష రూపాయలు ఇస్తామని ఆశపెట్టడం, కుల గణన పేరుతో గందరగోళం సృష్టించడం వంటివి చేసినా కాంగ్రెస్కు 100 సీట్లు కూడా రాలేదని ఆయన పేర్కొన్నారు.వరుసగా మూడోసారి ఎన్నికల్లో ఓడిపోయినా, 2029లో కూడా గెలవలేమన్న నిరాశతో, ఒక సామాన్య బీసీ వ్యక్తి (ప్రధాని) తమ కుటుంబాన్ని ఓడించి అపూర్వమైన ప్రజాదరణ పొందడం పై అసహనంతో రాహుల్ గాంధీ దేశ వ్యతిరేక వ్యాఖ్యలు చేస్తున్నారని, వ్యవస్థ లపై ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ, శాంతిభద్రతల సమస్యలు సృష్టించేలా చేస్తున్నారని ఆయన ఆరోపించారు. "జిత్నా ఆబాదీ ఉత్నా హక్" అంటూ ఎస్సీ, బీసీ వర్గాలను రెచ్చగొట్టి, అబద్ధాలతో అశాంతి తెచ్చే ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. రాహుల్ గాంధీకి దేశం, దాని అస్తిత్వం, మూలాలతో ఎలాంటి అనుబంధం లేదని, అధికారం కోసం బంగ్లాదేశ్, శ్రీలంకలలో మాదిరి అశాం తి సృష్టించే కుట్రలు చేస్తూ, ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు చేస్తున్నా రని ఆరోపించారు. ఇలాంటి కుట్రల నుంచి దేశ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని దుగ్యాల రామ్చంద్రారావు పిలుపునిచ్చారు.



# భక్తులతో కోలాహలంగా మారిన హేమాచల క్షేత్రం

**మంగపేట, ఆగస్ట్ 17 (జనంసాక్షి):** ములుగు జిల్లా మంగపేట మండలంలోని మల్లూరు శ్రీ హేమాచల కొండలపై స్వయంభుగా వెలసిన ఆదిలక్ష్మి, చెంచులక్ష్మి సమేత లక్ష్మీనరసింహస్వామి క్షేత్రంకు భక్తులు ఆదివారం అధిక సంఖ్యలో తరలిరావడంతో ఆలయ ప్రాంగణం అంతా భక్తులతో కోలాహలంగా మారిం ది. స్వామివారిని దర్శించుకోవడం కొరకు భక్తులు సుదూర ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామివారికి మొక్కులు చెల్లించుకున్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాల నుంచే కాకుండా ఇతర జిల్లాల నుంచి భారీ సంఖ్యలో వచ్చారు.భక్తులు ముందుగా చింతామణి జలధారల వద్ద పుణ్య స్నానాలు ఆచరించి జలాంజనేయస్వామిని, పంచముఖాంజనేయ స్వామిని, రమ సత్యానా రాయణ స్వామిని దర్శించుకున్నారు. అనంతరం కొండపై స్వయంభుగా వెలసి విరాజిల్లుతున్న లక్ష్మీనరసింహస్వామిని పక్కనే కొలువుదీరిన ఆదిలక్ష్మి, చెంచు లక్ష్మి అమ్మవార్లను దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. స్వామివారి మూలవిరాటకు ప్రదానార్చకుడు ముక్కామల రాజశేఖరశర్మ, ఆలయ అర్చకులు పవన్ కుమారాచార్యులు, ఏడునూతన ఈశ్వరచంద్ రామానుజన్ శర్మ, ముక్కామల వెంకటనారాయణ శర్మ, అనిపెద్ది రాజీవ్ నాగశర్మ లు తిలా తైలాబిషేకాలు చేసి నూతన పట్టు వస్త్రాలు, గజమాలతో సుందరంగా అలంకరించి భక్తులకు దైవ దర్శనాలు గావించారు. భక్తులకు ఎలాంటి అసౌక ర్యం కలగకుండా తగిన ఏర్పాట్లను ఈవో శ్రవణం సత్యనారాయణ పర్యవేక్షించారు. కార్యక్రమంలో ఆలయ సిబ్బంది సీతారాములు, లక్ష్మీనారా యణ, శేషు, గణేష్, నవీన్, నాగార్జున్, మహేష్, పుల్లయ్యలు పాల్గొన్నారు



# అవయవ దానం గురించి అవగాహన సదస్సు

**భూపాలపల్లి ఆగస్టు 17(జనంసాక్షి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఆత్మీయత సేవా సొసైటి ఆధ్వర్యంలో అమ్మ నేత్ర, అవయవ, శరీర దాన ప్రోత్సాహకుల సంఘం, హైదరాబాద్ వారి సహకారంతో భూపాలపల్లి లోని ప్రైవేట్ స్కూల్లో నేత్ర, అవయవ, శరీరదాన అవగాహన సదస్సు ను ఏర్పాటుచేయడం జరిగినది. ఈ కార్యక్రమములో నేత్ర, అవయవ, శరీరదాన ప్రోత్సాహకుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు ఈశ్వరలింగం నేత్ర, అవయవ, శరీరదానముల గురించి, వాటిపైన ఉన్న మూఢనమ్మకల గురించి పూర్తిగా ప్రజలకు అవగాహనా కల్పించారు. ఈ కార్యక్రమములో ఆత్మీయత సేవా సొసైటి అధ్యక్షులు బయ్యన మహేందర్ ,ప్రధాన కార్యదర్శి మాటూరి క్రాంతికుమార్ ,పాల్గొన్నారు.

# నీట మునిగిన పంట

## పొలాలకు నష్టపరిహారం చెల్లించాలి

- బీజేపీ మండల అధ్యక్షులు ఊర నవీన్ రావు



**గణపురం, ఆగస్టు 17 (జనంసాక్షి):** అధిక వర్షాలతో గణపురం మండలంలో మోరం చవాగు ఉప్పొంగడంతో వాగు పరిసర ప్రాంతాల్లో నీట మునిగిన పంట పొలాలను జిల్లా అధికార యంత్రాంగం పరిశీలించి తక్షణమే నష్ట పరిహారం చెల్లించా లని బీజేపీ మండల అధ్యక్షులు ఊర నవీన్ రావు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతు జిల్లాలో మరి కొద్ది రోజులు అధిక వర్షా లు ఉన్నట్లు వాతావరణ శాఖ హెచ్చరికలు జారి చేసిందని, ఇప్పటికే మోరంచ వాగు ఉదృతంగా ప్రవహిస్తుండటంతో మండల ంలోని నగరంపల్లి, అప్పయ్యపల్లి, సీతారా ంపూర్, ధర్మరావుపేట, గణపురం, చెల్పూర్ శివారులో వరద తాకిడికి గురై పంట పొలాలు నీట మునిగాయన్నారు. గత రెండు రోజులుగా వరి పంట నీటిలో మునిగి ఉండటం, పొలాల్లో ఇసుకమేటలు వేసి రైతులు తీవ్రంగా నష్టపోయారని ఆయన అన్నారు. కావున తక్షణమే ప్రభుత్వం, అధికార యంత్రాంగం స్పందించి సర్వే చేపట్టి నష్టపో యిన రైతులను ఆదుకోవాలని నవీన్రావు కోరారు. అదే వి ధంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఫలస్ బీమా యోజన పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయడం లేదని ఆ పథకాన్ని అమలు చేస్తే రైతులకు ఎంతో ఉపయోగంగా ఉంటుందని ఆ దిశ గా ప్రభు త్వం చర్యలు చేపట్టి రైతులను ఆదుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# అంగన్వాడి సెంటర్లో

## ఘనంగా కృష్ణ జన్మాష్టమి వేడుకలు



**స్టేషన్ ఘన్పూర్, ఆగస్టు 16 ( జనంసాక్షి):** మండలంలోని తాటికొండ గ్రామంలో గల అంగన్వాడి సెంటర్లో శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు అత్యంత వైభ వోపేతంగా ఘనంగా నిర్వహిం చారు. చిన్నారులతో రాధా కృష్ణుల వేషధారణలో తల్లిదండ్రులు తమ పిల్లలను అలంకరించి తీసుకువచ్చారు. రాధకృష్ణుల వేషధారణలో పలువురు చిన్నారులు పాటలు, కీర్తనలు, కథలతో అలరించారు.శోభాయమానంగా పండగ వాతావరణంలో చిన్నారులందరూ కలిసి నృత్యాలు చేసి ప్రదర్శనలో ఆకర్షణీయంగా నిలిచారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు పద్మ, ధనలక్ష్మి, సులోచన, అరుణ దేవి, తల్లులు, చిన్నారులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన

- తీన్మార్ మల్లన్న బిసి జేఏసి జిల్లా ఇంచార్జి రవి పటేల్



**మల్హర్, ఆగష్టు 17(జనంసాక్షి):** భూపాలపల్లి జిల్లా మాలహర్ రావు మండల కేంద్రమైన తాడిచర్ల గ్రామానికి చెందిన దసారపు రాజయ్య అనారోగ్యం తో ఇటీవల మృతి చేందాడు.విషయం తెలుసుకున్న తీన్మార్ మల్లన్న బిసి జేఏసి జిల్లా ఇంచార్జి రవిపటేల్ మృతుని కుటుంబ సభ్యులకు తక్షణ సహాయంగా 25కేజీల బియ్యం అందించారు.మీకుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని భరోసా కల్పించారు.ఈ కార్యక్రమం లో తాడిచర్ల గ్రామ బిసి పొలిటికల్ జేఏసి కమిటీ అధ్యక్షులు మేనం సంతోష్, అంతటి శివ, జిల్లా నాయకులు రొడ్డ వంశీ, శివాజీ కుమార్, పాల్గొన్నారు.

## నూతన వదువరులకు ఆశీర్వదించిన

- ఫాక్స్ ఛైర్మన్ ఇప్ప మొండయ్య
- మాజీ ఎంపీపీ చింతలపల్లి మలహల్



**మల్హర్,ఆగష్టు 17(జనంసాక్షి):** భూపాలపల్లి జిల్లా మల్హర్ రావు మండలంలోని అడ్వాలపల్లి గ్రామానికి చెందిన జరుపుల సమ్మక్క - సమ్మయ్య నాయక్ల కూతురు వివాహ వేడుక ఆదివారం అడ్వాలపల్లిలో జరుగగా,ఈ వివాహానికి తాడిచర్ల ఫాక్స్ ఛైర్మన్ ఇప్ప మొండయ్య తో పాటు మండల మాజీ ఎంపిపి చింతలపల్లి మలహల్ రావు లు హజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వారి వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కోటగుళ్లలో సోమవారం

## నందీశ్వరుని రెండవ వార్షికోత్సవం

- కోటగుళ్ళు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో పూజలు
- గణపేశ్వరుడికి బిల్వార్చన



**గణపురం,ఆగస్టు 17, (జనంసాక్షి):** కాకతీయుల కళాక్షేత్రం భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళలో శ్రావణ మాస ఉత్సవాల్లో భాగంగా సోమ వారం పర్వదినాన్ని పురస్కరించుకుని ఆలయ ప్రాంగణంలోని నందీశ్వరుడి రెండవ వార్షికోత్సవాన్ని కోటగుళ్లు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిం చనున్నారు. నందీశ్వరుడి ప్రతిష్టాపన కార్యక్రమం రెండు సంవత్సరాలు పూర్తయి మూడో సంవత్సరంలోకి అడుగిడుతున్న సందర్భంగా నందీశ్వరు డికి త్రివేణి సంగమం జలాభిషేకం, రుద్రాభిషేకం, గణపేశ్వరుడికి బిల్వార్చ న నిర్వహించనున్నారు. శ్రావణమాసం చివరి సోమవారం జరిగే నందీశ్వ రుడి వార్షికోత్సవానికి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై స్వామివారి కృపకు పాత్రులు కావాల్సిందిగా కోటగుళ్ళు పరిరక్షణ కమిటీ విజ్ఞప్తి చేసింది.

## ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని డీఎస్పీ కృష్ణ కిషోర్



**పెద్దవంగర ఆగష్టు 17(జనంసాక్షి):** భారీ వర్షాలు ఉన్నందున ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని తొర్రూర్ డివిజన్ డిఎస్పి కృష్ణ కిషోర్ అన్నారు ఆదివారం మండలంలో వడ్డేకొత్త పల్లి గ్రామంలో చెరువు కట్టను మత్తడి ని అలుగు పరిసరాలను పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ..ప్రజలందరూ ప్రభుత్వం గా ఉండాలని రాబోయే రెండు రోజులు భారీ వర్షాలు ఉన్నందున ఎలాంటి చేపల వేటకు ముఖ్యంగా పిల్లలను బయటికి వెళ్లకుండా చూసుకోవాలని తల్లిదండ్రులకు సూచనలు ఇచ్చారు. అధికారు లు అందుబాటులో ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐ గణేష్, తహసీల్దార్ మహేందర్, ఎంపీడీఓ వేణుమాధవ్, ఎస్సై క్రాంతి కిరణ్ సిబ్బంది పాల్గొన్నారు.

# లోలెవెల్ కాజ్వేను

## పరిశీలించిన మండల స్పెషల్ ఆఫీసర్



**చెన్నారావుపేట, ఆగస్టు 17 (జనంసాక్షి):** లో లెవెల్ కాజ్వేను మండల స్పెషల్ ఆఫీసర్ బాలకృష్ణ పరిశీలించారు. భారీ వర్షానికి మండలంలోని పాత ముగ్దుంపురం గ్రామ శివారులోని నర్సంపేట నెక్కొండ ప్రధాన రహదా రిలో ఉన్నలో లెవెల్ కాజ్వే పై నుండి వరద నీరు ఉదృతంగా ప్రవహిం చడం తో శనివారం నాలుగు గంటల పాటు రాకపోకలు నిలిచిపోయాయి. వరద నీరు తగ్గుముఖం పట్టడంతో యధావిధిగా రాకపోకలు కొనసాగాయి. శనివా రం లో లెవెల్ కాజ్వే పై నుండి వరద నీళ్లు వెళుతున్నాయా.. లేదా.. లో లెవెల్ కాజ్వే పరిస్థితి ఏ విధంగా ఉందని పరిశీలించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ మహమ్మద్ ఆబిద్ అలీ, ఎంపీడీవో పాల్గొన్నారు.

## బాధితుడికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ



చెన్నారావుపేట, ఆగస్టు 17 (జనంసాక్షి): బాధితుడికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్ పంపిణీ చేశారు. ఆదివారం మండలంలోని అక్కల్ చెడ గ్రామానికి చెందిన బాధావత్ రవికుమార్ కు సీఎం రిలీఫ్ ఫండ్ కింద నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహకారంతో మంజూరైన రూ.16 వేల చెక్కును బాధితుడికి అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు పులిశేరు రాజేందర్, మాజీ సర్పంచ్ తూటి పావని రమేష్, మాజీ ఉపసర్పంచ్ బానోతు వీరన్న నాయక్, బాదావత్ పెద్ద వీరు, ముత్యం భద్రయ్య, తేజావత్ బద్రు, మైనార్టీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి షేక్ ఫయాజ్, పాల్గొన్నారు.

## వేన్నపు రెడ్డివారి ఎంగేజ్ మెంట్ వేడుకలో పాల్గొన్న సింగిల్ విండో చైర్మన్ చల్ల



**మహదేవపూర్: ఆగస్ట్ 17 (జనంసాక్షి):** మహదేవపూర్ మండల కేంద్రంలోని దుబ్బ గూడెంగ్రామానికి చెందిన వేన్నపురేడ్డి పద్మ -సాభశివరేడ్డి కూమారుడు మధు ఎంగేజ్ మెంట్ వేడుకలో పాల్గొన్ని ఆశీర్వదించిన సింగిల్ విండో చైర్మన్ చల్లా తిరుపతిరెడ్డి. ఆయన వెంట సివిల్ కాంట్రాక్టర్లు పోటు మల్లారెడ్డి. సముద్రాల తిరుపతి. నార్లపూర్ సమ్మన్న. రిపోర్టర్ అయిత రాజిరెడ్డి. పిడుగు బాపు. కాంగ్రెస్ పార్టీ నాయకులు వెన్నపురెడ్డి సురేందర్ పాల్గొన్నారు.

# ప్రజలకు అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందించాలి

- వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సాంబశివరావు



**చెన్నారావుపేట, ఆగస్టు 17 (జనంసాక్షి):** వైద్య సిబ్బంది ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందించాలని వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సాంబశివరావు అన్నారు. ఆదివారం చెన్నారావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి లోని రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విధుల పట్ల వైద్య సిబ్బంది నిర్లక్ష్యం చేయవద్దన్నారు. ప్రతిరోజు సమయపాలన పాటిస్తూ విధుల ను నిర్వర్తించాలని సూచించారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల పట్ల వైద్య సిబ్బం ది అప్రమత్తంగా ఉంటూ గ్రామాలలోని ప్రజలకు సీజనల్ వ్యాధులపై అవగా హన కల్పించాలన్నారు. అలాగే విధుల పట్ల ఎవరైనా నిర్లక్ష్యం చేస్తే శాఖ పరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ భద్రయ్య, స్టాఫ్ నర్స్ హేమలత, హెల్త్ అసిస్టెంట్ శివాజీ, పాల్గొన్నారు.

# పాము కాటుతో మహిళ మృతి



**భూపాలపల్లి, ఆగస్టు 17 (జనంసాక్షి):** పాము కాటుతో మహిళ మృతి విరాల్లోకి వెళితే శు క్రవారం నాడు నాగారం గ్రామానికి చెందిన మహిళ కన్నెబోయిన పెద్ద లక్ష్మి భర్త ఓదెలు వయస్సు 70 ఇంట్లో భోజనం చేస్తున్న క్రమంలో కాలికి పాము కాటు వేయడంతో వెంటనే జిల్లా కేంద్రంలోని వంద పడకల ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తీసుకొచ్చినప్పటికీ చికిత్స పొందుతూ మహిళా మృతి చెందడంతో తన కొడుకు విజేందర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్న భూపాలపల్లి పోలీసులు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# ఉచిత వైద్య శిబిరం



**నడికూడ, ఆగస్టు 17 (జనంసాక్షి):** హనుమకొండ జిల్లా నడికూడ మండలం నార్లపూర్ గ్రామంలో ఆదివారం రోజున క్రైస్తవ హక్కుల రక్షణ సమితి మండల అధ్యక్షుడు శనిగరపు మహేందర్ ఆధ్వర్యంలో మిషనరీ విలియం కేరి 254వ జన్మదినం సందర్భంగా ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. చక్రవర్తి హాస్పిటల్స్ డాక్టర్లు తరుణ్ బృందం గ్రామస్తులకు గుండె పరీక్షలు, ఈసీజీ, బీపీ, షుగర్ టెస్టులు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.ముఖ్యఅతిథిగా పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి మాట్లాడుతూ ప్రజలు ఆరోగ్యం పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్ర మంలో క్రైస్తవ హక్కుల రక్షణ సమితి వ్యవస్థాపకులు నేషనల్ ప్రెసిడెంట్ బిషప్ డాక్టర్ జన్ను ఇర్మియా, పాస్టర్ విలియం కేరి, కాంగ్రెస్ పార్టీ నడికుడ మండల అధ్యక్షుడు బుర్ర దేవేందర్ గౌడ్, ఈర్ల చిన్ని, చాడ తిరుపతిరెడ్డి, పర్నెం మల్లారె డ్డి, పెద్ద బోయిన రవీందర్ యాదవ్, శనిగరపు వీరేశలింగంపాల్గొన్నారు.

## నూతన వదువరులను ఆశీర్వదించిన బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సతీష్



**లింగాల ఘణపురం, ఆగస్టు17(జనంసాక్షి):** లింగాల ఘణపురం మండలం మాణిక్యపురం గ్రామానికి చెందిన రాగం సువర్ణ సత్యనారాయణ యాదవ్ కూతు రు వివాహేము ఆదివారం జనగామ పట్టణంలోని సాయిరాం కన్వెన్షన్ హాల్లో జరుగగా ఈ వివాహమునకు ముఖ్య అతిధిగా జనగామ జిల్లా భాజపా అధ్యక్షు లు సౌడ రమేష్, ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చౌదర్ పల్లి సతీష్ హాజరై నూతన వధువరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా నాయకులు ఎల్లయ్య దేవర, శివ, జగదీష్, కొమురయ్య, చౌదర పల్లి భాస్క ర్ ,మార్పు శ్రీనివాసరెడ్డి, సత్యనారాయణ, మహేందర్ ,మహేష్ పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం



**పర్వతగిరి ఆగస్టు 17(జనంసాక్షి):**బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం గా శాసనసభ్యులు అంధించిన నిత్యవసర సరుకులు, దుస్తులు ఆర్థిక సాయన్ని ఎమ్మార్వో వెంకటస్వామి తో కలిసి భాధిత కుటుంబానికి అందజే సిన మండ ల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్ పర్వతగిరి మండలం నారాయణపురం గ్రామంలో కత్తి బుచ్చి రాములు పూరిగుడిసె కరెం టు మీటర్ వద్ద గల సర్వీస్ వైర్ షార్ట్ సర్క్యూట్ జరిగి పూర్తిగా దగ్ధమైంది. ఇట్టి విషయం తెలుసుకుని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్ కత్తి బుచ్చి రాములుని పరామర్శించి దద్దమైన ఇంటిని పరిశీలించి ధైర్యాన్ని.ఇచ్చారు శాసనసభ్యులు కేఆర్ నాగరాజు దృష్టికి తీసుకెళ్లగ తక్షణమే స్పందించి తనవంతు సహాయంగా నిత్యవసర సరుకులు బియ్యం దుస్తులు, ఆర్థిక సహాయం అందిం చారు శాసన సభ్యులు అందించిన అర్ధిక సహాయాన్ని పర్వతగిరి తాసిల్దార్ వెంకటస్వామి తో కలిసి భాధిత కుటు ంబానికి అందించి న మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్‌లి ప్రభుత్వ పరంగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. మండల అధికారు లు ఇ ప్రమదాన్ని గురించి ప్రభుత్వానికీ రిపోర్ట్ ఇవ్వాలని కోరారు. మండలం ప్రజలు అందరూ కరెంటు మీటర్ వద్ద గల సర్వీస్ వైర్లు చెక్ చేసుకుని జాగ్రత్త తీసుకోవాలని తెలిపారు ఇ సంధర్భంగ విద్యుత్ అధికారు లు,పోలీస్ అధికారు లు,రేవెన్యు అధికారులు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల పక్షాన పోరాడే ఏకైక సంఘం టిడబ్ల్యూజెఎఫ్

- **రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య**

**భూపాలపల్లి, ఆగస్టు 17 (జనంసాక్షి):** రాష్ట్రంలో జర్నలిస్టుల పక్షాన పోరాడే ఏకైక సంఘం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) అని రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య అన్నారు.జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ అతిథి గృహంలో జిల్లా లోని పలు మండలాల జర్నలిస్టులతో కలిసి సమీక్షా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు కీలకశీలక జర్నలిస్ట్లకు సభ్యత్వ నమోదు తీసుకున్న వారికీ ఐడి కార్డు పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న ఫెడరేషన్ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి జర్నలిస్టుల నుంచి విశేష స్పందన లభిస్తుందని అన్నారు. భూపాలపల్లి జిల్లా లో కూడా ప్రతి జర్నలిస్ట్ మిత్రులు సభ్యత్వం తీసుకోవాలని కోరారు. భూపాలపల్లి జిల్లా లో త్వరలో జిల్లా కమిటీ వేయడం జరుగుతుందని పేర్కొన్నారు.టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా సభ్యత్వ నమోదు కార్యక్రమం, వివిధ యూనియన్ల నేతల చేరుతున్నారని..రాష్ట్రంలో జర్నలిస్టుల పరిస్థితులు మరింత దారుణంగా మారుతున్నాయని, ఒకవైపు యాజమాన్యాలు, ప్రభుత్వాలు పట్టించుకోక పోవడం లేదని, మరోవైపు దాడులు, అవమానాలు పెరిగిపోతున్నాయని అన్నారు.రాష్ట్రంలోని కొన్ని ప్రధాన జర్నలిస్టు యూని



యన్లు జర్నలిస్టుల పక్షం కాకుండా పాలకుల పక్షాన నిలిచి జర్నలిస్టుల సమస్యలను విస్మరించాయని విమర్శించారు. టీడబ్ల్యూజేఎఫ్ సంఘం పాలకుల పక్షాన కాకుండా కేవలం పాత్రికేయుల పక్షాన నిలిచి సమస్యలపై పోరాడుతుందని,ఈ సంఘంలో ఉన్న పాత్రికేయులు కూడా ప్రజల పక్షం ఉండాలని, ప్రజల సమస్యలపై స్పందించాలని కోరారు.

## నేడు తాటికొండలో పాపన్న జయంతి ఉత్సవాలు



**స్టేషన్ ఘన్పూర్, ఆగస్టు17 (జనంసాక్షి):** మండలంలోని తాటికొండ గ్రామంలో గ్రామపంచాయతీ కార్యాలయంముందు గల సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహం వద్ద నేడు సోమవారం ఉదయం సర్దార్ సర్వాయి పాపన్న జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం జరుగుతుందని గౌడ ఐక్య సాధన సమితి రాష్ట్ర కార్యదర్శి ఐలోని సుధాకర్ గౌడ్, గౌడ సంఘం అధ్యక్షుడు బొంగోని యాదగిరి గౌడ్ అన్నారు. మండలంలోని తాటికొండలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఐలోని సుధాకర్, బొంగోని యాదగిరి మాట్లాడు తూ పాపన్న జయంతి ఉత్సవాలకు గ్రామ పెద్దలు, ప్రముఖులు, యువకులు, మేధావు లు, ముఖ్యంగా గౌడ అధ్యక్షులు, సభ్యులు సర్దార్ సర్వాయి పాపన్న ఆటో యూని యన్ గ్రామస్తులు అందరూ విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని కోరారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం చేసిన పోరెడ్డి మల్లారెడ్డి



**లింగాల గణపురం, ఆగస్టు 17 (జనంసాక్షి):**లింగాల ఘనపురం మండలంలోని చీటూరు గ్రామానికి చెందిన నోముల మల్లేశం శనివారం రాత్రి గుండె పోటు తో మృతి చెందడం జరిగింది.విషయం తెలుసుకున్న లింగాల ఘనపురం కాంటెస్టెడ్ జడ్పిటిసి పోరెడ్డి మల్లారెడ్డి ఆదివారం రోజున మృతిని ఇంటికి వెళ్లి అకా ల మరణాన్ని చింతిస్తూ పార్థివా దేహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులని పరామర్శించి 5 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు నాకీర్త మల్లయ్య, సాంస్కృతిక సేన జనగా మ జిల్లా అధ్యక్షుడు బోయిని శ్రీనివాస్, సాంస్కృ తిక సేన రాష్ట్రప్రధాన కార్యదర్శి,నెలపోగుల మాజీ ఎంపీ టీసీ గుగ్గిళ్ల నర్సయ్య , కుందారం మాజీ ఎంపీటీసీ రజిత ఉపేందర్ గౌడ్, లింగాల ఘనపురం పిఏసిఎస్ డైరెక్టర్ వేమల్ల సందీప్ రెడ్డి, మాజీ సర్పంచ్ ఐల మల్లేశం, గ్రామ శాఖ ఉపాధ్యక్షుడు మబ్బు కుమార్, మాజీ ఎంపీటీసీ ఐల ఐలయ్య,బండారి ప్రభాకర్, నోముల యాదయ్య , ఐల వీరయ్య, సవిల్లా అరుణ్, సానిక శోభన్ , వడ్డిచర్ల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కానుగంటి సందీప్, ఎండీ ఖలీల్ ,కురుమ సంగం పెద్దలు పాల్గొన్నారు.

## ఆలయ అభివృద్ధికి నా వంతు సహకారం అందిస్తా

- **భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర**



**భూపాలపల్లి, ఆగస్టు 17(జనంసాక్షి):** భూపాలపల్లి పట్టణం కేంద్రంలోని క్రిష్ణకాలనిలో గల రాధా కృష్ణ మందిరంలో ప్రత్యేక పూజలు చేసిన భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు . ఈ సందర్భంగా ఆలయ అర్చకులు, ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే కి స్వాగతం పలికి ఆలయ అర్చకులు పూజలు చేశారు.అనంతరం ఎమ్మెల్యే ని సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జీఎస్సార్ మాట్లాడుతూ "ఈ ఆలయం భూపాలపల్లి ప్రజల భక్తి, ఆధ్యాత్మికతకు ప్రతీక. దీని అభివృద్ధికి, అవసరమైన సౌకర్యాల కల్పనకు నా వంతు సహకారం అందిస్తాను" అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట కృష్ణకాలని మాజీ వార్డ్ కౌన్సిలర్, ఇతర వార్డ్ కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఎస్ఐ భోగం ప్రవీణ్‌ని సత్కరించిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు

- **శాలువ కప్పి సన్మానించిన**
- **జిల్లా రైతు బంధు మాజీ సభ్యులు చింతపట్ల సోమేశ్వర్ రావు మాజీ ఎంపీటీసీ మాడుగుల రాజు**



**పర్వతగిరి ఆగష్టు17(జనంసాక్షి):** స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో ఉత్తమ పోలీస్ అధికారిగా ఎంపికై జిల్లా ఉన్నతాధికారుల చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్న పర్వతగిరి ఎస్సై లిభోగం ప్రవీణ్‌ని మాజీ జిల్లా రైతు బంధు సభ్యులు చింతపట్ల సోమేశ్వరరావులి మాజీ ఎంపీటీసీ లిమాడుగుల రాజులి ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి ఉత్తమ అధికారిగా ఎన్నికైనందుకు శుభాకాంక్షలు తెలిపి శాలువ తో సత్కరించారు. అలాగే ఉత్తమ పోలీస్ కానిస్టేబుల్‌గా ఎన్నికైన లిఅనన్య మహిళా కానిస్టేబుల్‌ను సత్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్వత గిరి మండలంలో ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన అనతి కాలంలోనే శాంతి భద్రతలు కాపాడు తూ, యువతను భాగస్వామ్యం చేస్తూ మండలంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహి స్తూ ఫ్రెండ్లీ పోలీసింగ్ కు చిరునామా గా మారిన ఎస్ ఐ భోగం ప్రవీణ్ కి ఉత్తమ అవార్డు రావడం సంతోషకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు రంగు కుమార్ గౌడ్ యూత్ సోషల్ మీడియా పర్వతగిరి చిన్నపెల్లి అజయ్ టిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు రాధాను పరామర్శించిన మాజీ ఎంపీ సీతారాం



**మహబూబాబాద్ ప్రతినిధి, ఆగస్టు 17 (జనంసాక్షి):** మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలంలోని రాములు తండా గ్రామానికి చెందిన మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు సునావత్ రాదా గారి భర్త వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ (జెడి) భూపాలపల్లి, సునావత్ వీరు నాయక్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి తొమ్మిదోవ రోజు కర్మకు హాజరై వారి చిత్రపటానికి పూలమాలతో నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియపరిచిన మహబూబాబాద్ మాజీ పార్లమెంట్ సభ్యులు ప్రొఫెసర్ అజ్మీరా సీతారాం నాయక్, వారివెంట గూడూరు పిఎసిఎస్సి చైర్మన్ చల్ల లింగారెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కత్తి స్వామి ఎన్ టీవీఎస్ రాష్ట్ర అధ్యక్షులు బానోత్ రామన్న నాయక్ మాజీ సర్పంచ్ బాలు నాయక్ భూక్యా మంకీలాల్ మొలకల నరేష్ పుడిశెట్టి సురేష్ రజినీకాంత్ పాల్గొన్నారు.

## మండలంలోని పలు గ్రామాల్లో ఘనంగా పోచమ్మతల్లి బోనాలు



**భీమదేవరపల్లి:ఆగస్టు17(జనంసాక్షి):** భీమదేవరపల్లి మండలం కొప్పూర్, ములుకనూరుపలు గ్రామాల్లో శ్రావణమాసం సందర్భంగా ఆదివారం పోచమ్మతల్లి బోనాలు ఘనంగా నిర్వహించారు.ఆయా గ్రామాల్లోని మహిళలు భక్తి శ్రద్ధలతో ఉపవాసాలతో బోనాలు వండి పోచమ్మతల్లి ఆలయాల్లో బోనాలు నైవేద్యాలు సమర్పించి,మ్మొక్కులు తీర్చుకున్నారు.గుడి చుట్టూ ప్రదక్షిణలు చేశారు.వర్షాకాలంలో వర్షాలు సమృద్ధిగా కురిసి,పంటలు బాగా పండి అధిక దిగుబడులు రావాలని,తమ కుటుంబాలు చల్లగా ఉండాలని గ్రామ పోచమ్మతల్లి దేవతకు పూజలు నిర్వహించారు.

## వివాహ వేడుకలకు హాజరై నూతన దంపతులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే



**ఖానాపురం, ఆగస్టు 17(జనంసాక్షి):** ఖానాపురం మండలం బుధరావుపేట గ్రామానికి చెందిన దేశగాని యశోద- చిన్న వీరయ్య కుమారుడు సత్య - జోష్న వివాహానికి నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి హాజరు నూతన దంపతులను ఆశీర్వదించారు.ఆదివారం పెద్ద రంగారెడ్డి ఫంక్షన్ హాల్ లో జరుగగా వారి వివాహ మహోత్సవ కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులను నర్సంపేట మాజీ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి దీవించారు.అనంతరముఖానాపురం మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు తోట పుష్ప - సతీష్, కుమార్తె సుష్మా వివాహ మహోత్సవ కార్యక్రమాని కి హాజరై నూతన దంపతులను దీవించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ, మండల పార్టీ అధ్యక్షులు, మాజీ మార్కెట్ చైర్మెన్, మాజీ సర్పంచ్ లు, ఎంపీటీసీలు, క్లస్టర్ బాధ్యులు, పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# అమ్మఒడి ఆధ్వర్యంలో అన్నదానం



**బెల్లంపల్లి, ఆగష్టు 17, (జనంసాక్షి):** బెల్లంపల్లి పట్టణంలోని కాంటా చౌరస్తా వద్ద ఆదివారం అమ్మఒడి ఆధ్వర్యంలో అన్నదానం చేపట్టారు. ఈసందర్భంగా అమ్మఒడి అన్నదాత ప్రాజేక్ట్ వ్యవస్థాపకుడు అజ్మీరా మోహన్, మంచిర్యాల జిల్లా బ్రాంచ్ మేనేజర్, టెక్నో డాన్స్ అకాడమీ గ్రాండ్ మాస్టర్ హనుమాండ్ల మధుకర్ మాట్లాడుతూ బెల్లంపల్లి పట్టణంలో ప్రతి ఆదివారం అన్నదానం నిర్విరామంగా కొనసాగించాలనే సదుద్దేశంతో 05/04/2020 రోజున ప్రారంభించామని, బెల్లంపల్లి పట్టణంలో అన్నమో రామచంద్ర అని అలమటించే ఎందరికో ఆకలి తీరుస్తూ బెల్లంపల్లి పట్టణంలో 343వ వారాలు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. నేటి కార్యక్రమం బైరి రాజేశం జ్ఞాపకార్థం ఆయన భార్య పద్మావతి, కొడుకు కోడలు ప్రదీప్ – జ్యోతి, కూతురు అల్లుడు హారిక – సురేష్, మనుమల్లు ఆగస్త్యా, ఆదిత్య, మానవరాళ్లు సాన్విక, దివిష సహకారంతో అన్నదాన కార్యక్రమము నిర్వహించమన్నారు. యాచకులకు, నిరుపేదలకు, కూలీలకు, బాటసారులకు, సుమారు 200 మందికి అన్నదానం చేశామన్నారు. ఆకలితో ఉన్నవారికి ఆకలి తీర్చడం సంతోషాన్నిచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో దాతలు బైరి పద్మావతి, అమ్మ ఒడి సభ్యులు హనుమాండ్ల సువర్ణ, గన్నెవరం తిరుమల చారి, రంగ సురేష్, సిద్దమల్ల రఘు, మాటూరి వరప్రసాద్, బొమ్మకంటి బాలకృష్ణ, యండి యుసుఫ్, చెందుపట్ల లింగమూర్తి పాల్గొన్నారు.

### కాలనీల డ్రైనేజీ సమస్యలు పరిష్కరించాలి - సిఐటియు



**రామకృష్ణాపూర్, ఆగస్టు 17 (జనంసాక్షి):** పట్టణంలోని కాకతీయ కాలనీ, శివాజీ నగర్ పరిసరాల్లో డ్రైనేజీ సమస్యలు తీవ్రంగా ఉన్నాయని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు నాయకులు తెలిపారు. ఆదివారం యూనియన్ ఆధ్వర్యంలో డ్రైనేజీలను పరిశీలించిన అనంతరం వారు మాట్లాడారు.ప్రధాన రహదారి సూపర్ బజార్ నుండి రైల్వే స్టేషన్, శివాజీ నగర్, కాకతీయ కాలనీ వాసులు, రామాలయం వైపు వెళ్లే ప్రజలు వర్షకాలంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, డ్రైనేజీ నీరు నది లా రోడ్డుమీద ప్రవహించడం వల్ల రాకపోకలకు అడ్డంకులు ఏర్పడుతున్నాయని వారు ఆందోళన వ్యక్తం చేశారు.
కార్మిక కాలనీల డ్రైనేజీ వ్యవస్థ పాతబడి శిథిలావస్థలో ఉందని, దాన్ని పూర్తిగా కొత్తగా ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని యూనియన్ బాధ్యులు కోరారు. నాలాల పరిస్థితి అధ్వాన్నంగా ఉండటంతో చెత్త, చెదారంతో నిండిపోవడం వల్ల సమస్య మరింత పెరిగిందని, దీంతో విద్యార్థులు సహా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు.ఇప్పటికైనా క్యాతనపల్లి మున్సిపాలిటీ అధికారులు, మందమర్రి జిఎం వెంటనే స్పందించి ఈ ప్రాంతాన్ని సందర్శించి సమిష్టి కృషితో సమస్యను పరిష్కరించాల్సిన అవసరం ఉందని సిఐటియు నాయకులు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు వడ్లకొండ ఐలయ్య, జోర్క వెంకటేష్, లింగాల రమేష్, నాగవెల్లి శ్రీధర్ పాల్గొన్నారు.

## గాంధారి మైసమ్మ దేవాలయంలో చోరీ

- **ముగ్గురు నిందితుల అరెస్ట్**
- **రూ. 4,000/- నగదు స్వాధీనం**

**రామకృష్ణాపూర్, ఆగస్ట్ 17(జనంసాక్షి):** బొక్కలగుట్ట ప్రాంతంలోని శ్రీ గాంధారి మైసమ్మ దేవాలయంలో జరిగిన చోరీ కేసును రామకృష్ణాపూర్ పోలీసులు 24 గంటల్లోనే ఛేదించారు. హుండీని పగలగొట్టి దాదాపు రూ. 4,000/- నగదు అపహరించిన ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకుని, నగదును స్వాధీనం చేసుకున్నారు. మరో నిందితుడు పరారీలో ఉండగా, అతడి కోసం గాలింపు కొనసాగుతోంది.16వ న సాయంత్రం ఆలయానికి తాళం వేసిన పూజారి, మరుసటి రోజు ఉదయం వచ్చి తలుపులు పగలగొట్టబడి, హుండీని ధ్వంసం చేసి నగదు దొంగిలించబడినట్లు గమనించారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు జక్కుల సమ్మయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు, ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి గస్తీ ముమ్మరం చేశారు. క్యాతనపల్లి ప్రాంతంలో అనుమానాస్పదంగా సంచరిస్తున్న నలుగురిని గమనించి పోలీసులు వెంబడించి, ముగ్గురిని పట్టుకుని విచారించగా వారు దేవాలయ దొంగతనాన్ని ఒప్పుకున్నారు. వారివద్ద నుంచి రూ. 4,000/- స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ రాజశేఖర్ తెలిపారు.

# నేతకాని కులస్తులకు ప్రభుత్వం కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

- **పొలాల అమావాస్యకు సెలవులు ప్రకటించాలి**
- **నేతకాని మహార్ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దుర్గం రాజేష్**

**కడెం: ఆగస్టు 17(జనంసాక్షి):** నేతకాని మహార్ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దుర్గం రాజేష్ ఆదివారం రోజున కడెం ప్రెస్ క్లబ్ ను సందర్శించి మీడియా సమక్షంలో ఆయన మాట్లాడుతూ.... నేతకాని కులస్తులు ఈ రాష్ట్రంలో15 లక్షల... పైబడి జీవిస్తూ ఉన్నాము. నేతగాని సమాజానికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, నేతకానిలకు అన్ని రకాలుగా నిత్య వైద్య రాజకీయ అన్ని రంగాల్లో హక్కులు కల్పించాలని, నేతకానిలు ఆర్థికంగా అన్ని రకాలుగా పేదరికంలో ఉన్నారు వారిని సంక్షేమ పథకాలు ఇచ్చి ఆదుకోవాలని అన్నారు. రాష్ట్రంలో మంచి వర్గాల కులాలకు సెలవులు ప్రకటిస్తున్నారు కానీ నేతకాని పొలాల అమావాస్య అండగాకు సెలవులు ఇవ్వడం లేదు వెంటనే ప్రభుత్వం గుర్తించి సెలవులు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం.తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వము ఎన్నో పండుగలకు సెలవులు ప్రకటించాయి. ముఖ్యంగా పొలాల అమావాస్య పండగ మాకు ఐదు రోజుల పండగ అయినప్పటికీ నీ మూడు రోజులుగా గోవులను కడుపునిండా తినిపించి రంగులతో గజ్జలతో ఎన్నో రకాలుగా అలంకరించి మా సాంప్రదాయ ఆచారాలతో గుస్సాడి నృత్యాలతోవాటిని ఈ మూడు రోజులుగా దేవుని స్వరూపంగా కొలుస్తాము. అంతే కాకుండా మట్టి ఎద్దులను చేసి ఇంట్లో ప్రతిష్టించుకొని ఆ మూడు రోజులు దీపారాధన తో పూజిస్తాముఅంత పవిత్రమైన రోజులోనే మేము మా పూర్వీకులకు కూడా పిండి వంటలతో నైవిద్యాలతో కుటుంబ సమేతంగా మూడు రోజులు పండగ జరుపుకుంటాము.మాకుల సాంప్రదాయమైన పవిత్రమైనది గోవులను మా పూర్వీకులను పూజించే ఈ పండుగను గుర్తించి మా విద్యార్థులు ఉద్యోగులు సెలవు దినం లేనందున గోవులను మా పూర్వీకులను కుటుంబ సమేతంగా పూజించుకోలేక పోతున్నాం.ప్రభుత్వం నేతకాని సమాజం పై ఆలోచించి సంక్షేమ బోర్డు తో పాటు పొలాల అమావాస్యకు సెలవులు ప్రకటించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. నేతకానిలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయకపోతే భవిష్యత్తులో సమాజాన్ని ఒక్కటిగా చేసి ఆందోళన కార్యక్రమాలు చేస్తామని ఈ ప్రభుత్వానికి హెచ్చరిస్తున్నాం.విలేకరుల సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు రాళ్లపల్లి రాజేశ్వర్, సాయిని ప్రసాద్ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు, జడ ఇందూర్ నేత నిర్మల్ జిల్లా నాయకులు, సునారికారి రాజేష్, పసుల రాజలింగం, జాడి గంగాధర్ అధ్యక్షులు దుర్గం శంకర్ వర్కింగ్ జిల్లా అధ్యక్షులు, దుర్గం రవీందర్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు పాల్గొన్నారు.




# సిపిఐ మహాసభలు విజయవంతం చేయండి

- **సిపిఐ బెల్లంపల్లి మండల కార్యదర్శి బొంతల లక్ష్మీనారాయణ**

**బెల్లంపల్లి, ఆగష్టు 17, (జనంసాక్షి):** సిపిఐ నాలుగవ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని బెల్లంపల్లి మండల సిపిఐ కార్యదర్శి బొంతల లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు. ఆదివారం ఆయన బెల్లంపల్లి మండలంలోని మాల గురిజాల గ్రామంలో మహాసభల పోస్టర్లను విడుదల చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం, పేద ప్రజల విముక్తి కోసం నాటి నుండి నేటి వరకు అనేక పోరాటాలు చేసిన పార్టీ సిపిఐ అన్నారు. 1925 నుండి 2025 వరకు 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నాటి స్వతంత్రం నుండి నేడు మనం 79వ స్వాతంత్ర దినోత్సవాన్ని జరుపుకున్న తరుణంలోనూ పేద ప్రజలు పేదలుగాను, ధనవంతులు ధనవంతులుగాను మిగిలిపోయారన్నారు. నేడు గ్రామ శాఖ మహాసభలు, మండల మహాసభలు, జిల్లా మహాసభలు నిర్వహించుకుని ఆగస్టు 20 నుండి 22 వరకు మేడ్చల్ జిల్లా గాజులరామారంలో నిర్వహించే నాలుగవ రాష్ట్ర మహాసభలో దేశంలో ఎదుర్కొంటున్న సమస్యలపై సుదీర్ఘంగా చర్చించి భవిష్యత్ కార్యక్రమాలను రూపొందించు కోవడానికి ఈ మహాసభలు ఉపయోగపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమితి సభ్యులు మేకల రాజేశం, మాల గురుజాల శాఖ కార్యదర్శి గోమాస గంగారం, రంగపేట గ్రామ శాఖ కార్యదర్శి జూపాక తిరుమలేష్, నాయకులు కలాలి భూమేశ్వర్, మెరుగు పోషం, కోళ్ల తిరుపతి, గోమాస దేవయ్య, గోమాస అను కృష్ణ, గోమాస అజయ్ కుమార్ పాల్గొన్నారు.



# సిపిఐ రాష్ట్ర మహాసభల పోస్టర్ల విడుదల

**బెల్లంపల్లి, ఆగష్టు 17, (జనంసాక్షి):**
బెల్లంపల్లి నియోజకవర్గం తాండూర్ మండల కేంద్రంలోని భగత్ సింగ్ భవన్ లో ఆదివారం సిపిఐ రాష్ట్ర మహాసభల పోస్టర్లను తాండూర్ మండల సిపిఐ కార్యదర్శి కొండు బానేష్ విడుదల చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రేపటి నుంచి 22 వరకు జరుగు తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభలు మేడ్చల్ మల్కాజి గిరి జిల్లాలోని కుత్బుల్లాపూర్ మండలం మహారాజా గార్డెన్ గాజుల రామారంలో జరుగుతుందన్నారు. మహాసభలకు1000 మంది ప్రతినిధులు హాజరవుతారని వివరించారు. సిపిఐ పార్టీ 1925 డిసెంబర్ 26న కాన్పూర్ లో ఆవిర్భవించిందని, దేశ సంపూర్ణ స్వాతంత్రం కోసం తీర్మానం చేసిన మొదటి రాజకీయ పార్టీగా చరిత్ర సృష్టించిందన్నారు. స్వాతంత్య సాధనకై త్యాగాలతో కూడిన అనేక పోరాటాలు చేసిందన్నారు. బ్రిటిష్ సామ్రాజ్య వాదానికి వ్యతిరేకంగా సిపిఐ పార్టీ నిర్వహిస్తున్న మహత్తర ఉద్యమాలను గుర్తించిన మేధావులు, అభ్యుదయ భావాలు కలిగిన యువతి, యువకులు భారత కమ్యూనిస్టు పార్టీ వైపు ఆకర్షితులై పోరాటాల్లో పాల్గొన్నారన్నారు. దేశంలోని సంస్థానాలను దేశంలో విలీనం చేయాలని నిర్వహించిన పోరాటంలో ప్రధాన పాత్ర కమ్యూనిస్టు పార్టీదే అన్నారు. దేశంలో అతిపెద్ద నిజాం సంస్థానంలో ప్రజలను విముక్తి చేయడానికి కమ్యూనిస్టు పార్టీ నిర్వహించిన మహత్తర వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో 4500 మంది యువ కమ్యూనిస్టులు తమ ప్రాణాలను అర్పించి తెలంగాణను నిజాం పాలన నుండి విముక్తి చేశారన్నారు. శ్రామికులను సమీకరించి యూనియన్లు ఏర్పాటు చేసి 8 గంటల పని దినం కోసం, న్యాయబద్ధమైన వేతనాల కోసం, ఉద్యోగ భద్రత, సామాజిక భద్రత కోసం పోరాడుతూనే, కార్మిక చట్టాల సాధనకై కార్మిక వర్గం నిర్వహించిన పోరాటాలకు వెన్నుదన్నుగా నిలిచి 44 కార్మిక చట్టాల సాధనలో సిపిఐ తన వంతు పాత్ర నిర్వహించిందన్నారు. రైతు సంఘాల ద్వారా దున్నేవానికి భూమి అనే నినాదంతో పాటు, న్యాయమైన ధరల కోసం పోరాటాలు నిర్వహించిన పార్టీ సిపిఐ అన్నారు. మహిళ సంఘాలు, విద్యార్థి సంఘాలు, యువజన సంఘాలను ఏర్పాటు చేసి వాటి ద్వారా ప్రజ సమస్యల పరిష్కారానికి దోహద పడిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ గోలేటి బ్రాంచ్ ఉపాధ్యక్షుడు భయ్యా మొగిలి, సిపిఐ తాండూర్ మండల సహాయ కార్యదర్శి మలిశెట్టి సత్యనారాయణ, సిపిఐ తాండూర్ మండల ఆర్గనైజ్ సెక్రటరీ వాసాల నాగరాజు, సిపిఐ తాండూర్ మండల కోశాధికారి పట్టి శంకర్, ఏఐటీయూసీ నాయకుడు సముద్రాల ఆనంద్, తంగళ్ళ పల్లి సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శి దాసరి లక్ష్మి, నీలాయపల్లి సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శి ఎడ్ల గోపాల్, కిష్టంపేట సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శి కామెర దుర్గయ్య, చంద్రపల్లి సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శి కొండు సాయి కుమార్, మాదారం 3 ఇంక్లైన్ గ్రామ శాఖ కార్యదర్శి కురిసింగ తిరుపతి, సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు పుట్ట భీమక్క, మీసాల సన్యాసి, ముత్తే శంకర్, కోయ సురేష్ పాల్గొన్నారు.

